నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

శనివారం 16 డిసెంబర్ 2023
SATURDAY, DECEMBER 16, 2023

SURYAPET

పేజీలు : 8
PAGES

# 'స్థానిక' రిజర్వేషన్లపై గుబులు

గ్రామాల్లో ఆశావహుల ఆందోళన

గత రిజర్వేషన్ ఆధారంగా ఇప్పటికే రూ.లక్షల్లో ఖర్చు చేసిన నాయకులు

జిల్లాలో ప్రస్తుతం 844 గ్రామపంచాయతీలు..

మరో 24 జీపీలు, 163 వార్డుల పెంపునకు ప్రతిపాదన

## గ్రామపంచాయతీ రిజర్వేషన్లు మారేనా!



సూర్యాపేట మండలం రామచంద్రాపురం గ్రామం

జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల హడావుడి మొదలైంది. ఫిబ్రవరి ఒకటితో సర్పంచుల పదవీ కాలం ముగియనుండగా ఆలోపు ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయించి ఆ దిశగా అడుగులు వేస్తున్నది. దీంతో గ్రామాల్లో సందడి మొదలైనప్పటికీ రిజర్వేషన్లు మాత్రం ఆశావహులను కలవర పెడుతున్నాయి. 10 సంవత్సరాలు ఒకే రిజర్వేషన్ ఉండేలా గత ప్రభుత్వం నూతన పంచాయతీరాజ్ చట్టంలో పొందుపర్చగా.. ఇటీవల కొలువుదీరిన కాంగ్రెస్ సర్కారు రిజర్వేషన్లు మారుస్తుందనే ప్రచారం జరుగుతున్నది. దీంతో ఇప్పటికే లక్షల్లో డబ్బు ఖర్చు చేసిన ఆశావహులు రిజర్వేషన్ ఎలా వస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో ప్రస్తుతం 844 గ్రామ పంచాయతీలు, 7,340 వార్డులు ఉండగా.. అదనంగా 24 గ్రామపంచాయతీలు, 163 వార్డుల ఏర్పాటుకు ప్రతిపాదనలు చేశారు. వీటిని అమోదిస్తే జిల్లాలో గ్రామ పంచాతీయలు 868కి, వార్డుల సంఖ్య 7,503కి పెరుగనున్నది.

– నీలగిరి, డిసెంబర్ 15

వివరాలు 8లో..



అసెంబ్లీ స్పీకర్ చాంబర్‌లో ఎమ్మెల్యేగా ప్రమాణం చేస్తున్న బత్తుల లక్ష్మారెడ్డి

## ఎమ్మెల్యే బీఎల్ఆర్ ప్రమాణ స్వీకారం

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున గెలుపొందిన బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. అసెంబ్లీ స్పీకర్ చాంబర్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ బీఎల్ఆర్‌తో ప్రమాణం చేయించారు. మాతృవియోగం కారణంగా బీఎల్ఆర్ ఇప్పటి వరకు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయలేదు. కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, అసెంబ్లీ కార్యదర్శి నర్సింహాచార్యులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట ఆయన సతీమణి బత్తుల మాధవి, కౌన్సిలర్ మహమ్మద్ జానీ ఉన్నారు.

– మిర్యాలగూడ, డిసెంబర్ 15

## పార్కులా.. డంపింగ్ యార్డులా!

సూర్యాపేటలో పచ్చదనం అలుముకున్న డంప్ యార్డులు

విభిన్నంగా కనిపిస్తున్న జమునానగర్, బాలెంల డంప్‌యార్డులు

మధ్య పేజీల్లో..

ఏపుగా పెరిగిన చెట్లు.. నేలపై పరుచుకున్న పచ్చని గడ్డి.. వెరసి పార్కులను తలపిస్తూ ఆహ్లాదాన్ని పంచుతున్నాయి సూర్యాపేట పట్టణంలోని డంప్ యార్డులు. హరితహారంలో నాటిన మొక్కలు వృక్షాలుగా మారి చిట్టడవిని తలపిస్తున్నాయి. కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన హరితహారంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమునానగర్, బాలెంల డంపింగ్ యార్డుల్లో పెద్ద సంఖ్యలో నాటిన మొక్కలు నేడు ఆకుపచ్చ వనాలుగా దర్శనమిస్తున్నాయి.

– సూర్యాపేట, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ)



జమునానగర్ డంపుయార్డులో పచ్చని వృక్ష సంపద



ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలుపుతున్న స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి శ్రీధర్‌బాబు

## ప్రభుత్వ విప్‌గా బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట, డిసెంబర్ 15 : రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నియమితులయ్యారు. గవర్నర్ తమిళి సై సౌందర్‌రాజన్ ఆయనను ప్రభుత్వ విప్‌గా నియమించగా రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. కురుమ సామాజిక వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిలయ్య ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గం నుంచి విజయం సాధించిన సంగతి తెలిసిందే. అధికారంలోకి వచ్చిన

మిగతా 2లో...

## చెరువుల్లో చెంగు చెంగున

నీటి వనరుల్లో పెరుగుతున్న మత్స్య సంపద

వంద శాతం సబ్సిడీతో చేప పిల్లలు పంపిణీ

యాదాద్రి భువనగిరి జిల్లాలో 711 చెరువుల్లో 2.82కోట్ల ఫిష్ సీడ్ వదిలిన అధికారులు

ఏటా పెరుగుతున్న మత్స్య సంపద

మత్స్యకారులకు ఆర్థిక ఆలంబన

మధ్య పేజీల్లో..